క్లుప్తంగా

మహాగౌరీ దేవిగా బగళాముఖి దర్శనం



పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలోని బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి మంగళవారం వివాహం కాని ఆడపిల్లలకు శీఘ్రంగా వివాహం జరగాలని ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధనుర్మాసం మొదటి మంగళవారం సందర్భంగా అమ్మవారిని మహా గౌరీదేవిగా అలంకరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

29న నాటక ప్రదర్శనలు

ఓలేరు(భట్టిప్రోలు): ఓలేరు మాజీ సర్పంచ్, ప్రముఖ రంగస్థల కళాకారుడు రవ్వావరపు శ్యామసుందరరావు 4వ వర్ధంతి పురస్కరించుకుని ఈ నెల 29న ఆయన రచించిన శ్రీ షిర్డి సాయి భగద్గీత ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథ ఆవిష్కరణ జరుగుతుందని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు రాత్రి 8 గంటలకు పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గయోపాఖ్యానం నాటకంలో వార్ సీన్, సత్య హరిశ్చంద్ర పూర్తి నాటకం ప్రదర్శించనున్నారని, కళాకారులు, కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

రేపు వేమూరులో మినీ జాబ్ మేళా

భట్టిప్రోలు: ఏపీఎస్ఎస్‌డీసీ, ఎస్ఈఈడీఏపీ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, బీటెక్, ఏదైనా డిగ్రీ, పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. వివరాలకు బి. శ్రీనివాస్(ప్లేస్‌మెంట్ ఆఫీసర్)80089 86256, జి.నాగవెంకట్(స్కిల్ హబ్ కో–ఆర్డినేటర్)85559 01198 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

23న కట్లమ్మ పరివార దేవతల వార్షికోత్సవం

వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు గ్రామ దేవత కట్లమ్మ, పరివార దేవతలు గంటలమ్మ తల్లి, పోతురాజు స్వామి, ఆంజనేయస్వామి, విఘ్నేశ్వరుడు, అమ్మవారి రోలు, పాత్రం విగ్రహాల పున ప్రతిష్ఠ 11వ వార్షికోత్సవం ఈ నెల 23న గంటలమ్మ తోటలో నిర్వహించనున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం అభిషేకాలు, చద్ది నైవేద్యాలు, రాత్రి లాబ్ శ్రీను శిష్య బృందం అయ్యప్ప స్వామి పడిపూజ, శివనాగరాజు ఆర్కెస్ట్రా భజన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



కర్లపాలెం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గిరిజనులను స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కె.ప్రదీప్ అన్నారు. మండల పరిధిలోని చింతాయపాలెం, గణపవరం ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న 80 గిరిజన కుటుంబాలకు మంగళవారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి.కిషోర్ ఎం.నాగరాజు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు గ్రూప్-2 అభ్యర్థులకు అవగాహన సదస్సు

చుండూరు(వేమూరు): గ్రూప్–2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెనాలిలోని ఎన్‌జీఓ కల్యాణ మండపంలో బుధవారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు కేవీఎస్ఎన్ కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 5 నుంచి 7:30 గంటల వరకు సదస్సు జరుగుతుందని తెలిపారు.

ఇంధన పొదుపు పాటించాలి

నగరంపాలెం: భావితరాలకు సహజ వనరులు అందించాలంటే ఇంధన పొదుపు పాటించాలని విద్యుత్ శాఖ టౌన్–1 డివిజన్ ఈఈ శ్రీనివాసబాబు అన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, జనరల్ నాలెడ్జ్ ఇతరత్రా అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అవుతుందన్నారు. ప్రిన్సిపాల్ జ్యోత్స్నకుమారి, టౌన్–4 డీఈఈ పీహెచ్ ఖాన్, సీఆర్‌డీఏ కన్‌స్ట్రక్షన్ డీఈఈ జి.సురేష్‌బాబు, డీ–3 ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు. పోస్టర్లు ఆవిష్కరించారు.

సృజనాత్మకతకు విజ్ఞాన ప్రదర్శనలు దోహదం



పేటేరు పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పోను తిలకిస్తున్న ఎంఈఓ సురేష్, ప్రజా ప్రతినిధులు



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు

రేపల్లె రూరల్: విద్యార్థుల్లోని మేధాశక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు విజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని మండల విద్యాశాఖాధికారి కేసనశెట్టి సురేష్ అన్నారు. మండల స్థాయిలో పేటేరు జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. సైన్స్ ప్రయోగాలను విద్యార్థులతో చేయించడంతో ఆ అంశాలు వారి మనసులో శాశ్వతంగా నిలిచిపోతాయని ఎంఈఓ అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోను ఆయన తిలకించారు. పలు పాఠశాలల విద్యార్థుల ప్రాజెక్ట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలకు రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల బోటని అధ్యాపకుడు బి.సురేష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

విజేతలు వీరు..

సైన్స్ ఎగ్జిబిషన్‌లో రేపల్లె పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎకో బ్రిక్స్ ప్రాజెక్ట్ వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గ్రూపు విభాగంలో పిరాట్లంక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.రాజవంశీ, ఎ.రవికిరణ్‌ల న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ప్రథమ బహుమతి గెలుచుకుంది. టీచర్స్ ఎగ్జిబిట్ విభాగంలో వడ్డీవారిపాలెం జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయుడు లచ్చి కోటేశ్వరరావు హనీ బీ ట్రాన్స్ ఫార్మింగ్ టెక్నాలజీ ప్రాజెక్ట్ ప్రథమ స్థానంలో నిలిచింది. వీరికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్నశ్రీధర్, ప్రధానోపాధ్యాయులు సీహెచ్ బాబూజీ, ప్రభాకరరావు, మండల నోడల్ సైన్స్ ఆఫీసర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జంపని పాఠశాలలో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

జంపని(వేమూరు): విద్యా వైజ్ఞానికి ప్రదర్శన సైన్సుపై ఆసక్తిని పెంచుతుందని ఎంఈఓ ఐ.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జంపని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను ఆయన తిలకించారు. జంపని పాఠశాల ఉపాధ్యాయురాలు కె.సువర్చల, వరహాపురం పాఠశాల విద్యార్థిని కావ్య, చావలి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గణేశ్, బాల హర్ష వర్ధన్, జంపని పాఠశాల విద్యార్థులు సుకీర్తి, మేరీజోత్స్న ప్రాజెక్ట్‌లు జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 రోజ్ లాండ్, వేమూరు, కుచ్చెళ్లపాడు, ప్రధానోపాధ్యాయులు వి.పద్మజ, పి.అంకారావు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపు..

పిట్టలవానిపాలెం: ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించారు. గణిత మేళ, విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈఓ వి.వెంకటేశ్వరరావు ప్రదర్శనను తిలకించారు. అనంతరం జిల్లా స్థాయి ప్రదర్శనకు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. వ్యక్తిగత విభాగంలో ఖాజీపాలెం నుంచి గ్రాస్ కట్టర్, బృంద విభాగంలో మంతెనవారిపాలెం పాఠశాల స్మార్ట్ బేబీ క్లినిక్ ప్రాజెక్ట్, ఉపాధ్యాయ విభాగంలో అల్లూరు పాఠశాల ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు భూపతి రావు, సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసారవు, మహేశ్వరి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

డ్రోన్ పైలట్ శిక్షణకు వ్యవసాయ విద్యార్థుల ఎంపిక



డ్రోన్ పైలట్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులు

బాపట్ల: వ్యవసాయ విద్యార్థులకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇవ్వడానికి ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధిక ప్రాధాన్యం ఇస్తోందని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డా. ఎస్ఆర్ కోటేశ్వరరావు అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన బీఎస్సీ మూడవ సంవత్సరం విద్యార్థులు ఐదుగురు ఈ శిక్షణకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ శిక్షణ గుంటూరులోని లాం నందు ఇవ్వబడుతుందని చెప్పారు. డీజీసీఏ ఆథరైజ్డ్ రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ద్వారా ఈ శిక్షణ బుధవారం నుంచి ఈ నెల 31 వరకు 12 రోజుల పాటు ఇవ్వబడుతుందని తెలిపారు. డ్రోన్ ద్వారా విత్తనాలు నాటుట, ఎరువు, పురుగు మందుల పిచికారీలో శిక్షణ ఇస్తారన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా ఈ శిక్షణకు వీరిని ఎంపికజేయడం జరిగిందన్నారు. సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఐ.డి.పి)లో భాగంగా ఆంధ్రప్రదేశ్ సెన్సార్స్ అండ్ స్మార్ట్ అప్లికేషన్స్ రీసెర్చ్ ఇన్ అగ్రికల్చర్ (అప్సర) కేంద్రం ద్వారా ఈ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్లు డాక్టర్ కె. చంద్రశేఖర్, డాక్టర్ వి. సీతారాంబాబు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర



శోభాయాత్రలో వాసుదేవానంద స్వామీజీ, భక్తులు

నిజాంపట్నం: రామాయణం మానవ జీవిత నడవడికను తెలియజేస్తుందని శ్రీ వాసుదేవానంద స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న హిందూ సమ్మేళనాలలో భాగంగా నిజాంపట్నం పంచాయతీ గోకర్ణమఠం గ్రామంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవానంద స్వామీజి మాట్లాడుతూ తల్లిదండ్రులను, గురువులను, అన్నదమ్ములను, నమ్ముకున్నవారిని ఆదరించడం వంటి అనేక జీవన సత్యాలు రామాయణంలో ఉన్నాయన్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను కొత్త రామాలయం నుంచి ప్రధాన వీధులలో జై శ్రీరామ్, భారతమాతాకీ జై, గోమాతాకి జై, తులసి మాతాకి జై అంటూ భజన కీర్తనలు చేస్తూ గోకర్ణ మఠంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అక్షింతలు, ఆవు నెయ్యి, పసుపుతో స్పర్శ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, భజన కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కన్వీనర్ బండారు జ్వాల నరసింహం, జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, కొక్కిలిగడ్డ చంద్రబాబు, కన్నా శ్రీనివాసరావు, మోపిదేవి శ్రీనివాసరావు, పీతా వెంకటేశ్వరరావు, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరావు, మండల కన్వీనర్ కాశీపల్లి గౌరీశంకర్, అక్కల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసం ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య

నగరం: వైద్యం కోసం పేదలు అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచినట్లు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతో మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరనున్నట్లు పేర్కొన్నారు. వైద్య,గ్రామ సచివాలయ సిబ్బంది ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యసేవలు ఎలా పొందాలో తెలియజేయాలని సూచించారు. అనంతరం నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నకుమారి, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై అప్రమత్తంగా ఉండాలి



రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి మోహనరావు

వేమూరు: ఓటర్ల నమోదుపై అన్ని రాజకీయ పార్టీల నాయకులు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి మోహనరావు అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు వివిధ పార్టీల నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాదె శివరామ కృష్ణారెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరరావు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడలు ప్రారంభం



ఉత్సాహంగా జరుగుతున్న ఖోఖో

బాపట్ల: పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మంగళవారం ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు. జెడ్పీటీసీ పిన్నిబోయిన ఎస్తేరు రాణి ప్రారంభించారు. ఈ పోటీలకు పీడీ కత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. హోరాహోరీగా పోటీలు జరిగాయి. పోటీల్లో విజేతలను త్వరలోనే ప్రకటిస్తామని పీడీ కత్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం.. రూ.6.64లక్షల జరిమానా

–విద్యుత్ శాఖ ఈఈ ఆంజనేయులు



నగరం: విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ఆంజనేయులు హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం విద్యుత్‌శాఖ, విజిలెన్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ ఆంజనేయులు మాట్లాడుతూ 3,334 సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 109 మందిపై కేసులు నమోదు చేసి రూ.6,64,160 జరిమానా విధించినట్లు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. సమావేశంలో విజిలెన్స్ ఈఈ కేవీఎల్ఎన్ మూర్తి, మల్లికార్జునరావు, డీఈఈ శివనాగిరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆఫీస్ బ్యారర్లకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ కనకారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలన్నారు. తద్వారా ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా సమకూరుతుందన్నారు. ఎటీఎం, ఏ గ్రేడ్ మోడల్స్ ఏర్పాటు చేసుకునే విధానాన్ని తెలియజేశారు. విజ్ఞాన యాత్రలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను పరిశీలించి, రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

చుండూరు(వేమూరు): క్రిస్మస్ పెద్ద పండగని పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మన్నవ రమేష్ అన్నారు. చుండూరు మండల కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్ దంపతులను సన్మానించారు. 40 మంది దైవ సేవలకు, 13 మంది వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్లు యోహాను, రేవ యాకోబు, అబ్రహం, కృపాకర్ పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈఓ ఎస్.విజయశ్రీ

కర్లపాలెం: టెక్నాలజీని వినియోగించి పాఠాలు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు అందజేస్తోందని ఎంఈవో ఎస్.విజయశ్రీ అన్నారు. మండల పరిధిలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 270 ట్యాబ్‌లను విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం పంపిణీ చేశారు. యాజలి ఉన్నత పాఠశాలకు 39, కర్లపాలెం 24, చింతాయపాలెం 58, ఎంపీ రాజుపాలెం 31, గణపవరం 45, పెదగొల్లపాలెం 28, పేరలి పాఠశాల 42 ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. ఎంఐఎస్ రాజేష్, ఉపాధ్యాయుడు రాజేష్, సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యశ్రీతో ఆరోగ్యం పదిలం



ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులతో చైర్‌పర్సన్ కట్టా మంగ, అధికారులు



ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన జెడ్పీటీసీ హేమలత

మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె: పేదల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. పట్టణంలోని 18వ వార్డు సచివాలయంలో మంగళవారం ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని ప్రభుత్వం రూ.25 లక్షలకు పెంచిందన్నారు. డబ్బులేని కారణంగా చికిత్సలు పొందలేక ఏ పేదవాడు ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో జగనన్న అమలు చేస్తున్న పథకానికి దేశవ్యాప్తంగా ప్రసంశలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయటంతో పాటు పథకాన్ని వివరిస్తారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు తమ ఫోన్‌లో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్ అద్దేపల్లి వెంకటస్వామి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు పేదలకు వరం

వేమూరు: పేదలకు సంజీవని లాంటి ఆరోగ్య శ్రీ పథకం చికిత్స వ్యయ పరిమితి పెంపుదల ప్రజలకు వరమని జెడ్పీటీసీ గాజుల హేమలత అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆరోగ్య శ్రీ పరిమితి పెంపుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకోవచ్చని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సజ్జా లక్ష్మీ తిరుతమ్మ, డాక్టరు వెంకట సురేష్, తహసీల్దారు నాగరాజు, ఇన్‌చార్జీ ఎంపీడీఓ అనురాధ, ఉప సర్పంచ్ తలతోటి ప్రదీప్, కో–ఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఈవూరి గణేష్



మాట్లాడుతున్న ఈవూరి గణేష్, భార్య కేశవతి

చెరుకుపల్లి: పేదలకు అందించిన సంక్షేమ పథకాలే జగనన్నను మరో మారు ముఖ్యమంత్రిని చేసేందుకు దోహదపడతాయని రేపల్లె నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఈవూరి గణేష్ అన్నారు. ఆయన తన నివాసంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గుళ్లపల్లిలోని ఈవూరి సుబ్బారావు మెమోరియల్ ప్రజా వైద్యశాలలో.. రెడ్ క్రాస్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేక్ కటింగ్, మొక్కలు నాటడం, వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు చేతులమీదుగా జరుగుతాయని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ సతీమణి ఈవూరి కేశవతి పాల్గొన్నారు.

ఈవీఎం పనితీరుపై అవగాహన అవసరం

ఆర్డీవో హేలా షారోన్



ఈవీఎంను పరిశీలిస్తున్న ఆర్డీవో హేలా షారోన్, తహసీల్దారు

రేపల్లె రూరల్: ఈవీఎం పనితీరుపై ఓటర్లు కనీస అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ నమోదు యంత్రంపై తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన ప్రదర్శన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. ఈవీఎంలో అభ్యర్థుల పార్టీ గుర్తులతో పాటు నోటా బటన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఓటర్లు తమకు కావాల్సిన అభ్యర్థిని ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తుద్వారా ఎన్నుకోవచ్చన్నారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు నచ్చకపోతే.. నోటా బటన్‌పై నమోదు చేయవచ్చన్నారు. ఈవీఎం మిషన్ పనితీరుపై ప్రజలను చైతన్యపరిచేందుకు వారం రోజులపాటు పట్టణ, గ్రామీణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మల్లికార్జునరావు, కమిషనర్ విజయసారథి, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నూతన వస్త్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

చుండూరు(భట్టిప్రోలు): చుండూరులోని హోలీ పాస్టర్స్ ఫెడరేషన్ (హెచ్‌పీఎఫ్‌టీ) ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచంలో అతి పెద్ద పండగన్నారు. రాబర్ట్ నండూరి కృష్ణ వర్తమాన సందేశం అందించారు. మన్నవ మునిస్వామి, చిట్టెమ్మల జ్ఞాపకార్థం కుమారుడు ప్రభాకర్ 40 మంది దైవ సేవకులకు నూతన వస్త్రాలు అందించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు, మన్నవ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మన్నవ రమేష్ 13 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యోహాను, సెక్రటరీ పాస్టర్ జ్యోషి, కోశాధికారి క్రాస్ స్టార్, రెవరెండ్ యాకోబు, పాస్టర్ అబ్రహం, కృపాకరరావు పాల్గొన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు.

నేడు 'జగనన్న సురక్ష' వైద్య శిబిరం

భట్టిప్రోలు: భట్టిప్రోలు–1 సచివాలయం పరిధిలో బుధవారం రెండవ విడత జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని, సర్పంచ్ దారా రవి కిరణ్మయి అధ్యక్షత వహిస్తారని సచివాలయ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గోవాడ ఉత్సవాలకు టెండర్ల ఆహ్వానం

అమృతలూరు(భట్టిప్రోలు): అమృతలూరు మండలం గోవాడలో కొలువైన బాలకోటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు, మహా శివరాత్రి పురస్కరించుకుని మార్చి 8న జరగబోయే ఉత్సవాలకు జనవరి 5న 11 గంటలకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి ఈమని అశోకరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్మన్, అధికారుల సమక్షంలో సీల్డ్ టెండర్ కవర్లు తెరవనున్నట్లు పేర్కొన్నారు. 96 సెంట్ల ఖాళీ స్థలానికి రూ. 3 లక్షలు, కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కోసం రూ.50 వేలు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. లైసెన్స్ కాల పరిమితి మార్చి 4 నుంచి 10వ తేదీ వరకు మాత్రమే వర్తిస్తుందన్నారు.